12-06-2020



1-9

## మున్నుడి

షోడశోపచారములతో అతిథిని దేవునిగా భావించి పూజించాలని పెద్దలు చెబుతారా. కాని ఆ షోడశోపచారములేమిటో చాలమందికి తెలియదు.తెలిసినా సక్రమమైన క్రమంలో తెలియదు. కొంతమంది నాబోటి వాళ్ళకి షోడశ అంటే కూడా తెలీదు. వేంకటేశ్వరునికిచ్చే పదహారు ఉపచారముల వివరం చిత్తగించండి.

**ఆ.వె॥ షోడశోపచార శోభను గాంచుడీ**
**అన్నమయ్య పాట అమరమయ్యె**
**వేంకటేశుగొల్చు విధి అద్భుతము కదా!**
**అమరులైన పాడు నట్టికృతిది.**

**రాగం : లలిత**

షోడశ కళానిధికి షోడశోపచారములు
జాడతోడ నిచ్చులును సమర్పయామి ॥షోడశ॥

అలరు విశ్వాత్మునకు ఆవాహనమిదే సర్వ
నిలయునకు ఆసనము నెమ్మినిదే
అల గంగా జనకునకు అర్ఘ్య పాద్యాచమనాలు
జలధిశాయికి నిమజ్జనమిదే ॥షోడశ॥

వరపీతాంబరునకు వస్త్రాలంకారమిదే
సరి శ్రీమంతునకు భూషణములివే
ధరణీధరునకు గంధపుష్ప ధూపములు
తిరమిదే కోటి సూర్యతేజునకు దీపము ॥షోడశ॥



Scanned with CamScanner

అమృత మథనునకు నదివో నైవేద్యము
గమిచంద్ర నేత్రునకు కప్పురవిడెము
అమరిన శ్రీవేంకటాద్రి మీది దేవునకు
తమితో బ్రదక్షిణాలు దండములు నివిగో ॥షోడశ॥

భావామృతం :

పదునారు కళలతో విరాజిల్లునట్టి స్వామికి పదునారు విధములైన షోదసోపచారములను జ్ఞానపూర్వకంగా నిత్యమూ సమర్పించెదము గాక!

విశ్వమంతయు వ్యాపించియున్న ఆత్మరూపునికి ఇదే ఆవాహనము, చేయుచున్నాను. అన్నిచోట్లలో స్థితుడైయున్న స్వామికి ఆసనముప్రీతితో సమర్పించుచున్నాను. గంగకుజనకుడైన దేవరకు అర్ఘ్యపాద్యములను సమర్పించుచున్నాను. క్షీరసాగరశయనుడైన ఆ శ్రీమహావిష్ణువునకు నేనిదిగో నిమజ్జనము సేయుచున్నాను. (స్నానము చేయించుచున్నాను)

పీతాంబరుడైన విష్ణువునకు వస్త్రములతో అలంకరించెదను.లక్ష్మీకాంతునకు నగలను సమర్పింతును గాక! భూదేవీరమణునకు గంధము, పుష్పములు, సుగంధ దూపములను సమర్పింతును గాక! కోటి సూర్యులప్రకాశము గల స్వామికి నిత్యము దీపమును సమర్పించుచున్నాను.

పాలసముద్రమథనమున అమృతము నిప్పించిన స్వామికి నైవేద్యము నర్పింతును.సూర్యచంద్రులు నేత్రములుగా గల దేవునికి కర్పూరతాంబూలము నిచ్చుచున్నాను. శ్రీవేంకటాద్రిపైవెలసిన జగన్నాధునికి ప్రీతితో ప్రదక్షిణములు,దండములు ఇవిగో, ఇదే చేయుచున్నాను.



Scanned with CamScanner

షోడశకళానిధికి షోడశోపచారములు
జాడతోడ నిచ్చలును సమర్పయామి ॥ పల్లవి ॥

అలరువిశ్వాత్మకున కావాహన మిదె పర్వ-
నిలయున కాసనము నెమ్మి నిదె
అలగంగాజనకున కర్ఘ్యపాద్యాచమనాలు
జలధిశాయికిని మజ్జన మిదె ॥ షోడ ॥

వరపీతాంబరునకు వస్త్రా[1]లంకార మిదె
సిరిశ్రీమంతునకు భూషణము లివె
ధరణీధరునకు గంధపుష్ప ధూపములు
తిర మిదె కోటిసూర్యతేజునకు దీపము ॥ షోడ ॥

అమృతమథనునకు నదివో నైవేద్యము
గమిఁ జంద్రనేత్రునకుఁ గప్రవిడెము
అమరినశ్రీవేంకటాద్రిమీఁది దేవునికి
[2]తమితోఁ బ్రదక్షిణాలు దండములు నివిగో ॥ షోడ ॥ 134

---

౧. 'ట' ప్రక్కన అరసున్న విచార్యము. ౨. కర్పూరనీరాజన మెగిరిపోయి 16 ఉపచారాలే మిగిలినవి.